క్లుప్తంగా

వెటర్నరీ హాస్టల్ పరిశీలన



మెస్‌ను పరిశీలిస్తున్న అసోసియేట్ డీన్ గంగరాజు

చంద్రగిరి : శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలోని బాలుర హాస్టల్‌ను అసోసియేట్ డీన్ గంగరాజు, సివిల్ సప్లయ్ డీటీ, వార్డెన్ మంజునాథ్‌తో కలసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మెస్‌లో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. మెస్‌తో పాటు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

కబడ్డీ పోటీలకు ఎస్వీయూ జట్టు



కబడ్డీ జట్టుతో వర్సిటీ అధికారులు

తిరుపతి సిటీ : కర్ణాటకలోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీలో అక్టోబర్ 4వ తేదీ నుంచి నిర్వహించనున్న ఇంటర్ సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు ఎస్వీయూ జట్టును ఎంపిక చేశారు. సోమవారం ఈ మేరకు ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.శివశంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పి.భాస్కర్‌రెడ్డి చేతులమీదుగా క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ అందించారు. కోచ్ గోవర్ధన్ పాల్గొన్నారు.

ఘనంగా విజయోత్సవ సభ



నారాయణను సన్మానిస్తున్న అతిథులు

తిరుపతి సిటీ : నగరంలోని నారాయణ డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా విజయోత్సవ సభ నిర్వహించారు. సెంటర్ అధినేత నారాయణ మాట్లాడుతూ డీఎస్సీ కోచింగ్ కోసం తమ వద్ద శిక్షణ పొందిన వందల మంది అభ్యర్థులు టీచర్ ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. సాధారణ అభ్యర్థులు సైతం ఉద్యోగాలు సాధించడం తమ కోచింగ్ సెంటర్ ప్రతిభకు నిదర్శనమని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఆదిమూలం చేతులమీదుగా నారాయణను ఘనంగా సన్మానించారు.

శాస్త్రవేత్త పద్మావతికి సత్కారం



పద్మావతిని సన్మానిస్తున్న ఎస్‌బీఐ అధికారులు

తిరుపతి అన్నమయ్యసర్కిల్ : ప్రవాస భారతీయురాలు, శాస్త్రవేత్త డాక్టర్ టీకే పద్మావతిరాజును సోమవారం స్టేట్ బ్యాంకు ఎస్వీయూ బ్రాంచి సిబ్బంది ఘనంగా సత్కరించారు. చీఫ్ మేనేజర్ సి.దేవేంద్రనాథ్ మాట్లాడుతూ ఎస్‌బీఐ ఉత్తమ ఖాతాదారుగా పద్మావతి మన్ననలు పొందారన్నారు. డిప్యూటీ మేనేజర్లు జనార్దన్, నేతాజీ, గంగయ్య పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న పీసీ రాయులు, తదితరులు

తిరుపతి కల్చరల్ : పద్మభూషణ్ అవార్డు గ్రహీత రాజశ్రీ బిర్లా పుట్టినరోజును పురస్కరించుకుని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ రాయులు ఆధ్వర్యంలో సోమవారం గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం వద్ద పేదలకు అన్నదానం చేశారు. పీసీ రాయులు మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గ్రూప్ వ్యవస్థాపక డైరెక్టర్ రాజశ్రీబిర్లా దేశంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. బీజేపీ నేత సామంచి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మునికృష్ణ, బండి మధుసూదన్‌రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సత్కారం



హేమనళినీదేవిని సన్మానిస్తున్న ఉద్యోగులు

తిరుపతి అర్బన్ : జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో టైపిస్ట్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందనున్న హేమనళినీదేవిని డీఐపీఆర్‌ఓలు గురుస్వామి శెట్టి, బాలకొండయ్య సోమవారం ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ 38 ఏళ్లపాటు ఆమె క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. సహాయ సంచాలకుడు రమేష్ బాబు, డీఎల్‌పీఆర్‌ఓ ఈశ్వరమ్మ, ఏపీఆర్‌ఓ గోపి, ముని ప్రసాద్, గాయత్రి, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

స్వర్ణరథోత్సవంలో ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు









హారతి అందుకుంటున్న భక్తులు

స్వర్ణశోభితం

సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమల శ్రీవారు సోమవారం విశేష వాహనాలను అధిరోహించారు. ఉదయం హనుమపై కోదండరాముని అవతారంలో కొలువుదీరి భక్తులను అనుగ్రహించారు. ధనుర్బాణాలు ధరించి మాడవీధుల్లో విహరిస్తూ సకల జనులకు అభయమిచ్చారు. సాయంత్రం స్వర్ణరథంపై అధిష్టించి సమస్త ప్రాణకోటిని కటాక్షించారు. రాత్రి ఏనుగు అంబారీపై ఊరేగుతూ అపూర్వ నీరాజనాలు అందుకున్నారు. వైకుంఠనాథుని దివ్యమంగళరూప దర్శనంతో భక్తులు పునీతులయ్యారు. వాహన సేవల ఎదుట సాంస్కృతి వైభవాన్ని వీక్షించి పరవశించారు. - తిరుమల





వాహనసేవలో కళాకారుల ప్రదర్శన

వేతనాల పెంపునకు వినతి



మాట్లాడుతున్న రమేష్ బాబు

చంద్రగిరి : మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలను పెంచాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు కోరారు. సంఘం జిల్లా రెండవ మహాసభను సోమవారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. రమేష్ బాబుతోపాటు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ మాట్లాడుతూ కేవలం రూ.3వేల వేతనంతో మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంగా నామకరణం చేయడం తప్ప కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వారికి గుర్తింపు కార్డులు లేవని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదన్నారు. వెంటనే రూ.15వేలకు వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. దీనిపై త్వరలోనే డీఈఓ ను కలిసి వినతిపత్రం అందించనున్నట్లు వెల్లడించా రు. నేతలు శ్రీరాములు, కేవై రాజా, చంద్రబాబు, నాగేశ్వరమ్మ, తులసి, బుజ్జి, సుబ్బమ్మ, బాబు, రుక్మిణమ్మ, తులసి, ఎమ్మార్‌పల్లె శ్రీనివాసులు పాల్గొన్నారు.

చదువులతల్లిగా శక్తిస్వరూపిణి



సరస్వతీదేవిగా గంగమ్మ



అశ్వ వాహనంపై ఎల్లమ్మ

తిరుపతి కల్చరల్ : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కొత్తవీధిలో కన్యకాపరమేశ్వరి చదువులతల్లిగా కటాక్షించారు. అలాగే మంగళం రోడ్డులోని బొంతాలమ్మ ఆలయంలో అమ్మవారు శివపార్వతి అలంకరణలో భక్తులను అనుగ్రహించారు.

అశ్వవాహనంపై గాయత్రీదేవి

చంద్రగిరి:మూస్థాన ఎల్లమ్మదేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రాత్రి గాయత్రి అవతారంలో అమ్మవారు అశ్వ వాహనంపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చారు. ఈఓ మమత, చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

శ్యామలాంబ సమేత మల్లేశ్వరాలయం(పుట్టాలమ్మ)లోని సంతోషి మాతా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు.

ఘనంగా వరల్డ్ హార్ట్ దినోత్సవం



ఎమ్మెల్యేకి పరీక్షలు నిర్వహిస్తున్న నారాయణాద్రి వైద్యులు



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ వెంకటరమణ

తిరుపతి తుడా : ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో సోమవారం ఘనంగా వరల్డ్ హార్ట్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రితోపాటు, వినాయక సాగర్ వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె పరీక్ష శిబిరం చేపట్టారు. 280కి వివిధ పరీక్షలు చేశారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, హ్యాండీక్రాఫ్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ హరిప్రసాద్, డీఎంహెచ్‌ఓ బాలకృష్ణనాయక్ పాల్గొన్నారు.

వెంకటరమణలో..

స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని వెంకటరమణ గుండె, మెటర్నటీ హాస్పిటల్‌లో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హెల్తీ హార్ట్ ప్యాకేజ్‌ను రూ.499 లకే నిర్వహించారు. ఈ ప్యాకేజీ లో భాగంగా ఈసీజీ, 2డీ ఎకో, హిమోగ్లోబిన్, రాండమ్ షుగర్ , కొలెస్ట్రాల్, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ పరీక్షలు చేశారు. 220 మంది సద్వినియోగం చేసుకున్నారని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సి వెంకటరమణ తెలిపారు.

ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్‌పై హర్షం



అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నేతలు

తిరుపతి సిటీ : కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావడంపై వైఎస్సార్‌సీపీ నేత లు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రీజనల్ కో- ఆర్డినేటర్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్వీయూ ఎదుట బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పాలభిషేకం చేశారు. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ లిక్కర్ కేసుని సృష్టించి మిథున్ రెడ్డిని అక్రమంగా 69 రోజులపాటు జైలులో పెట్టిన కూటమి ప్రభుత్వానికి ఏసీబీ కోర్టు తీర్పు చెంపపెట్టు అని స్పష్టం చేశారు. నేతలు అమరనాథ్ రెడ్డి, మునికుమార్, కోటేశ్వర రావు, జ్ఞానేంద్ర రెడ్డి, నాగి రెడ్డి, సాయి, లవ కుమార్, ఉమాపతి రెడ్డి,హరి నాయక్, చెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

భాకరాపేట : మిథున్‌రెడ్డికి బెయిల్ రావడంపై డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సామకోటి సహదేవ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చినిగేపల్లి కట్టమీద గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆకట్టుకునేలా బొమ్మల కొలువు



బొమ్మల కొలువును తిలకిస్తున్న రంగస్థలి ప్రతినిధులు

తిరుపతి కల్చరల్ : బండ్లవీధిలోని తిప్పారెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు విశేషంగా ఆకట్టుకుంటోంది. కొలువును పలువురు తిలకించి అభినందనలు తెలిపారు. బొమ్మల కొలువును సందర్శించిన వారిలో రంగస్థలి చైర్మన్ గోపీనాథ్‌రెడ్డి, కళాకారులు పొన్నాల జేజి రెడ్డి, విజయ భాస్కర్, మురళి, శాంబోలు హరనాథ్, మునేంద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

కబ్జాలను అడ్డుకోవాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నేతలు

తిరుపతి రూరల్ : తిరుపతి అర్బన్, రూరల్ పరధిలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా కోరల్లో చిక్కుకోకుండా అడ్డుకోవాలని సీపీఎం నేతలు కోరారు. సోమవారం ఈ మేరకు కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ అక్రమార్కులు కబ్జా చేసిన భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా తహసీల్దార్లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తిరుమల నగర్ పంచాయతీ పరిధి తుడా క్వార్టర్స్ సర్వే నెంబర్ 195/1లో 42 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో సర్వే ట్రైనీ అకాడమీకి కేటాయించగా, ప్రస్తుతం కొందరు టీడీపీ నేతలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్నారు. విలువైన భూములను కబ్జా దారులకు తహసీల్దార్లే అప్పగించేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ఆక్రమిత భూమిలో నిర్మాణాలను పూర్తిగా తొలగించేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నేతలు, కె.వేణుగోపాల్, నిమ్మనపల్లి మునిరత్నం మోదిన్, చల్లా చిన్న వెంకటయ్య, బాదుల్లా, జి.లోకయ్య పాల్గొన్నారు.

స్వర్ణముఖిని కాపాడండి

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు, యోగిమల్లవరం, కేసీపేట సమీపంలోని స్వర్ణముఖి నది పరివాహక భూమిని కబ్జా చేసి అందులో టీడీపీ నేతలు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జయచంద్ర, తిరుపతి రూరల్ మండల కార్యదర్శి సుమన్ ఈ మేరకు కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే వేదాంతపురం పంచాయతీలోని 0.56 ఎకరాల దోబీ ఘాట్‌ను కబ్జా చేసిన మాజీ సర్పంచ్ చిరంజీవిరెడ్డి, ముదిరాజ్ చంద్రపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేతలు నాగ వెంకటేష్, మునిరాజు, శంకర్, విజయ్, ధన, మధుకుమార్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు 23 వినతులు

తిరుపతి తుడా : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)కు 23 వినతులు వచ్చినట్లు కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. 18 మంది నేరుగా, ఐదుగురు ఫోన్ ద్వారా సమస్యలు తెలిపినట్లు వెల్లడించారు. వినతులను ఆయా విభాగాల అధికారులకు పంపించినట్లు వివరించారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్‌ఈ శ్యామ్‌సుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, ఏసీపీలు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్ పాల్గొన్నారు.

నోటీస్ బోర్డు

- బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం నుంచి ఉదయం 10 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర.
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన.

నేటి వాహన సేవలు

తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీమలయప్పస్వామి వారు వివిధ వాహనాల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సూర్యప్రభ వాహనంపై తేజోమూర్తి దర్శనమివ్వనున్నారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై శ్రీవారు విహరించనున్నారు.

అభివృద్ధి పనులపై ఆరా



మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రమోహన్‌రెడ్డి

తిరుపతి రూరల్ : తుమ్మలగుంటలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి ఆరా తీశారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుతో కలిసి సచివాలయానికి వెళ్లారు. గ్రామంలో నీటి, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఎల్లమ్మ ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

చంద్రగిరి : మూలస్థాన ఎల్లమ్మ ఆలయ నూతన పాలక మండలి సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులుగా గోపీనాథ్, వెంకటముని, దుర్గ, మునిరత్నమ్మ, పాపమ్మ, దేవి, గోపాల్ రెడ్డి, భారతి, యోగానందం, స్వప్న, ఎక్స్ అఫిషియో సభ్యులుగా పద్మావతి బాధ్యతలు చేపట్టారు.

పాలశీతల కేంద్రాల సందర్శన



బాలాజీ డెయిరీలో విద్యార్థులు, అధ్యాపకులు

చంద్రగిరి : ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలోని డెయిరీ టెక్నాలజీ విద్యార్థులు సోమవారం పలు పాలశీతల కేంద్రాలను సందర్శించారు. మల్లయ్యపల్లెలోని శ్రీజ, తిరుపతి రూరల్ మండలంలోని బాలాజీ డెయిరీలను పరిశీలించారు. కో-ఆర్డినేటర్ డాక్టర్ విజయగీత, రవివర్మ, అనుపమ ఆధ్వర్యంలో పాల నిల్వలు, కూలింగ్ యంత్రాలు, పాల పదార్థాల తయారీ విధానాలను వివరించారు.

శక్తిపీఠంలో దర్బారు సేవ



అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులు

రామచంద్రాపురం : రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తిపీఠంలో శ్రీదశమహావిద్యా దేవత దినోత్సవాలలో భాగంగా సోమవారం తార నీలసరస్వతి దేవి రూపంలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానందభారతీసమక్షంలో, శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ రమ్యానందభారతీ ఆధ్వర్యంలో కాళికాదేవికి తారా నీలసరస్వతి దేవి రూపంలో అలంకరణ చేసి దర్బారుసేవ నిర్వహించారు. శక్తి పీఠంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

సచివాలయ సిబ్బంది ధర్నా

తిరుపతి తుడా : నగరంలోని వార్డు సచివాలయాల ఉద్యోగులు తమ సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నాకు దిగారు. ఈ మేరకు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్షిక ఇంక్రిమెంట్లు, క్యాజువల్ సెలవులు, సర్వీస్ రిజిస్టర్ ఎంట్రీలను అప్‌డేట్ చేయాలని డిమాండ్ చేశారు. వలంటీర్లు చేస్తున్న పనులను తమకు అప్పగించకూడదని, స్టేషనరీని వెంటనే అందించాలని స్పష్టం చేశారు.

విచారణాధికారిగా శ్రీనివాస్‌రావు

తిరుపతి తుడా : నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి సేతుమాధవ్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణాధికారిగా జిల్లా ఫైర్ ఆఫీసర్ పి.శ్రీనివాసులు నియమితులయ్యారు. సోమవారం ఈ మేరకు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య ఆదేశాలు జారీ చేశారు. సేతుమాధవ్‌పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వారంలోపు నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు.

వేడుకలో చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల, లక్ష్మి



సారె తీసుకువస్తున్న నూకతోటి రాజేష్



తుమ్మలగుంటవాసులతో చెవిరెడ్డి లక్ష్మి, హర్షిత్‌రెడ్డి



వైభవం.. వసంతోత్సవం



మోహిత్‌రెడ్డిపై వసంతాలు చల్లుతున్న వేద విద్యార్థులు

తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరో రోజు సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5.30గంటల వరకు శోభాయమానంగా వసంతోత్సవం నిర్వహించారు. సుగంధ పరిమళ ద్రవ్యాలతో దేవదేవేరులను అభిషేకించారు. అనంతరం అర్చకులు, భక్తులతో కలసి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి లక్ష్మి, కుమారులు మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి కుటుంబ సభ్యులు వసంతాలు చల్లుకున్నారు. రాత్రి గజవాహన సేవకు వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, గాంధీపురం మాజీ సర్పంచ్ సెల్వం సారె సమర్పించారు. - తిరుపతి రూరల్